ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. డిజిటల్ ఇండియా – పరిపాలన విధానాన్ని మార్చడమే కాకుండా పౌరుల జీవన సౌలభ్యాన్ని పెంచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. జనాభా మార్పులపై ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ తమ సిఫార్సులను వీలైనంత త్వరగా సమర్పించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు.

3. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం కోసం రెండు భారీ రోడ్డు ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

4. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఈరోజు మొదటి టీ20 మ్యాచ్ చెస్టర్-లీ-స్ట్రీట్‌లోని రివర్‌సైడ్ గ్రౌండ్‌లో జరుగుతుంది.

**FUR. REV. PM-DIGITAL INDIA**

డిజిటల్ ఇండియా – పరిపాలన విధానాన్ని మార్చడమే కాకుండా పౌరుల జీవన సౌలభ్యాన్ని పెంచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. డిజిటల్ ఇండియా కార్యక్రమం ప్రారంభమై 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ఆప్టికల్ ఫైబర్ విస్తరణ, డిజిటల్ లావాదేవీల వృద్ధి భారతదేశం వైపు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయన్నారు. పారదర్శకమైన డిజిటల్ చెల్లింపులు, ప్రత్యక్ష ప్రయోజన బదిలీలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయని పేర్కొన్నారు. ఈ విప్లవం గ్రామాలు, చిన్న నగరాలకు

విస్తరించిందని, యువ పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు కొత్త ఆవిష్కరణలతో ముందుకు వస్తున్నారని ప్రశంసించారు. విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలు బలోపేతమయ్యాయని, ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్ వంటి సాంకేతిక రంగాలలో భారత్ వేగంగా దూసుకుపోతోందని ప్రధానమంత్రి తెలిపారు.

NSD

**SHAH- HIGH LEVEL COMMITTEE**

జనాభా మార్పులపై ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ తమ సిఫార్సులను వీలైనంత త్వరగా సమర్పించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు. అక్రమ వలసల వల్ల జరుగుతున్న జనాభా మార్పులను అధ్యయనం చేసే ఈ కమిటీకి రిటైర్డ్ జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నౌలేకర్ చైర్మన్‌గా ఉన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన కోసం వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పర్యటించి, అధికారులతో సంప్రదింపులు జరుపుతామని కమిటీ హోంమంత్రికి వివరించింది. ఇందుకోసం ముందస్తుగా ఒక ప్రత్యేక ప్రశ్నావళిని కూడా సిద్ధం చేసింది. ఈ వ్యూహాన్ని అభినందించిన అమిత్ షా, కమిటీ పర్యటనలకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందించాల్సిందిగా కేంద్ర హోం శాఖ కార్యదర్శిని ఆదేశించారు.

NSD

**ICAR- SEYCHELLES MOU**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సీషెల్స్ పర్యటన సందర్భంగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ( ICAR) - రిపబ్లిక్ ఆఫ్ సీషెల్స్ వ్యవసాయ శాఖల మధ్య ఒక అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందాన్ని అమలు చేయడానికి ఇరు దేశాలు 2026 నుండి 2031 వరకు ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళికపై సంతకాలు చేశాయి. దీని ద్వారా వాతావరణ అనుకూల వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక రంగం, పంట కోత అనంతర చర్యలు, ఆహార భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ఇరు దేశాల మధ్య వ్యవసాయ పరిశోధనలు, విద్య, సాంకేతిక బదిలీ, పరస్పర సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం.

NSD

**NADDA- REVIEW MEET**

క్షయ ముక్త భారత్ అభియాన్, డెంగ్యూ నివారణపై ఢిల్లీ ప్రభుత్వంతో కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా సమీక్ష నిర్వహించారు. ప్రచార సమాచారం ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో ఉండాలని, ఇందులో ప్రజాప్రతినిధులను, మై భారత్ వాలంటీర్లను భాగస్వాములను చేయాలని సూచించారు. సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం ప్రతి వార్డును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు. టీబీని ముందుగా గుర్తించేందుకు ఏఐ ఆధారిత హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే మిషన్లను పెంచుతామని తెలిపారు. డెంగ్యూ నివారణకు సమన్వయ చర్యలు, ప్రజల్లో అవగాహన పెంపొందించడంపై ఢిల్లీ ప్రభుత్వ సన్నద్ధతను సమీక్షించారు.

NSD

**REV CABINET BRIEFING**

ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం కోసం రెండు భారీ రోడ్డు ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి వర్గం  ఆమోదం తెలిపింది. ఇందులో మొదటిది ఢిల్లీలోని ద్వారకా ఎక్స్ ప్రెస్‌వేను వసంత్ కుంజ్‌లోని నెల్సన్ మండేలా మార్గ్ తో అనుసంధానించే 6 లేన్ల రోడ్డు టన్నెల్ నిర్మాణం. 8.1 కిలోమీటర్ల పొడవుతో నిర్మించబోయే ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం 6 వేల  969 కోట్ల రూపాయలకు పైగా ఉంది.  ఈ ప్రాజెక్ట్ వల్ల పశ్చిమ, దక్షిణ ఢిల్లీ మధ్య ప్రయాణం మరింత వేగవంతం కానుంది. దీంతో పాటు ఎయిమ్స్, మహిపాల్‌పూర్ మధ్య ఎలివేటెడ్ కారిడార్‌ను కూడా NHAI ప్రతిపాదిస్తోంది. ఈ ఢిల్లీ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 7.54 లక్షల మందికి ప్రత్యక్షంగా, 9 లక్షల 80 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.

**BYTE- ASHWINI VAISHNAW**

అలాగే, ఉత్తరప్రదేశ్‌లోని జాతీయ రహదారి -34 లో భాగంగా 117.7 కిలో మీటర్ల పొడవైన కాన్పూర్-కబ్రాయ్ సెక్షన్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం 7 వేల  145 కోట్ల రూపాయలు. ఇది కాన్పూర్, కబ్రాయ్ మధ్య హై-స్పీడ్ రవాణాను అందించడమే కాకుండా, మధ్యప్రదేశ్‌లోని సాగర్, భోపాల్ వంటి నగరాలకు కనెక్టివిటీని పెంచుతుంది.

**BYTE- ASHWINI VAISHNAW**

NSD

**JAISHANKAR-UAE AMBASSADOR**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయబారి డాక్టర్ అబ్దుల్ నాసర్ అల్ శాలీతో సమావేశమయ్యారు. భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి రాయబారి చేసిన కృషికి ఈ సందర్భంగా డాక్టర్ జైశంకర్ సోషల్ మీడియా వేదికగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే యూఏఈ రాయబారి భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

NSD

**INDIA PAK PRISONERS**

భారత్, పాకిస్తాన్ దేశాలు తమ తమ కస్టడీలో ఉన్న పౌర ఖైదీలు, మత్స్యకారుల జాబితాలను న్యూఢిల్లీ, ఇస్లామాబాద్‌లోని దౌత్య మార్గాల ద్వారా పరస్పరం మార్చుకున్నాయి. 2008లో కుదిరిన 'కాన్సులర్ యాక్సెస్' ఒప్పందం ప్రకారం ప్రతి సంవత్సరం జనవరి 1, జులై 1వ తేదీలలో ఈ జాబితాలను మార్పిడి చేసుకుంటారు. భారత కస్టడీలో ఉన్న 386 మంది ఖైదీలు, 53 మంది పాకిస్తానీ మత్స్యకారుల జాబితాను భారత్ పంచుకుంది. అలాగే పాకిస్తాన్ తన కస్టడీలో ఉన్న 52 మంది ఖైదీలు, 198 మంది భారతీయ మత్స్యకారుల వివరాలను భారత్‌కు అందజేసింది. శిక్షా కాలం పూర్తయిన 188 మంది భారతీయ మత్స్యకారులు, పౌర ఖైదీలను తక్షణమే విడుదల చేసి స్వదేశానికి పంపాలని భారత్ పాకిస్తాన్‌ను కోరింది. ఇంకా కాన్సులర్ యాక్సెస్ లభించని 13 మంది ఖైదీలకు తక్షణమే ఆ సదుపాయం కల్పించాలని, ఖైదీలందరి భద్రత, సంక్షేమాన్ని తెలియజేయాలని పాక్ ప్రభుత్వాన్ని భారత్ కోరింది.

NSD

**EVE T20 CRICKET**

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఈరోజు మొదటి టీ20 మ్యాచ్ చెస్టర్-లీ-స్ట్రీట్‌లోని రివర్‌సైడ్ గ్రౌండ్‌లో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ రాత్రి 10 గంటలకు ప్రారంభమవుతుంది. ఐర్లాండ్‌తో జరిగిన గత సిరీస్‌లో 2-0 తేడాతో ఓటమి పాలైన భారత జట్టు, ఈ మ్యాచ్ ద్వారా మళ్లీ ఫామ్‌లోకి రావాలని గట్టి పట్టుదలతో ఉంది. ఈ సిరీస్‌లోని

రెండవ టీ20 మ్యాచ్ శనివారం మాంచెస్టర్‌లో, మూడవ మ్యాచ్ ఈనెల 7న నాటింగ్‌హామ్‌లో జరుగుతాయి. ఆ తర్వాత చివరి రెండు టీ20 మ్యాచ్‌లకు బ్రిస్టల్, సౌతాంప్టన్ నగరాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ మొత్తం టీ20 సిరీస్ జులై 11తో ముగియనుండగా, ఆ వెంటనే ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది.

NSD

**IMD DAY –WEATHER**

రాబోయే రెండు రోజుల్లో నైరుతి రుతుపవనాలు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్ , పంజాబ్ ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని భారత  వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రానున్న రెండు రోజుల్లో ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా, విదర్భ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆయా రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఛత్తీస్‌గఢ్, కోస్తా కర్ణాటక, తూర్పు మధ్యప్రదేశ్, కేరళ, మాహే, కొంకణ్, గోవా, దక్షిణ కర్ణాటక అంతర్గత ప్రాంతాలలో ఈరోజు ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని అంచనా వేసింది.

NSD

**NEELAM DP-1 01.07.2026**

**FUR. REV. PM-DIGITAL INDIA**

Prime Minister Narendra Modi today **said** that Digital India initiative has redefined governance, empowered citizens and accelerated all-round development. Marking the 11 years of the initiative, Mr Modi said that Digital India has touched every aspect of life. He said that the initiative has played a pivotal role in empowering the poor and the underprivileged while making life easier for the citizens. From the expansion of the optical fiber network to the rise of digital transactions, the unprecedented success of this initiative has drawn global attention to India. He underscored that seamless digital payments and direct benefit transfers are reaching beneficiaries with transparency. Mr Modi said that technology has become a powerful instrument for furthering Ease of Living.

He underlined that Digital India has taken the wave of innovation to all parts of India, especially villages, Tier-2 and Tier-3 cities. Mr Modi said that Young entrepreneurs, StartUps and innovators from every corner of the country are creating solutions to the pressing challenges that our

planet faces. He further highlighted that this initiative has strengthened education, healthcare, agriculture, commerce and public service delivery.

The Prime Minister said that government strides in the digital world have ensured that India is making rapid progress in emerging technologies such as AI, semiconductors, quantum computing and more. He added that the government's focus will remain on creating a future where technology serves humanity, empowers every citizen and drives sustainable development.

**GAURAV EP-1 01.07.2026**

**SHAH- HIGH LEVEL COMMITTEE**

Union Home Minister Amit Shah has asked the High-Level Committee on Demographic Changes to submit its recommendations at the earliest. Mr Shah gave the direction during a meeting with the Committee in New Delhi. The Committee informed the Home Minister that they will visit various States and Union Territories to obtain first-hand information on demographic changes and interact with the various administrations. They will also hold consultations with central government ministries to gather feedback on issues related to demographic changes.

The Committee informed the Home Minister that a detailed questionnaire has been prepared to seek relevant information from States and Union Territories in advance, making its field visits more meaningful and interactive. Appreciating the Committee's strategy, Mr Shah directed the Union Home Secretary to provide all possible assistance for its day-to-day functioning as well as during its visits to States and Union Territories.

Prime Minister Narendra Modi had announced the High-powered Demography Mission on 15th August last year. The Government constituted the High-Level Committee to study demographic changes arising from illegal immigration and other abnormal reasons, analyse their causes, and recommend appropriate policy, legislative, and administrative measures. Retired Justice Prakash Prabhakar Naolekar Is the Chairman of the Committee.

**<><>AMAN/ISHANI/1603**

**GAURAV EP-I 01-07-2026**

**REV CABINET BRIEFING**

The Government today approved the construction of 6 Lane Road Tunnel For NH-148AE connecting Dwarka Expressway with Nelson Mandela Marg, Vasant Kunj in Delhi. Briefing media in New Delhi today, Information

and Broadcasting Minister Ashwini Vaishnaw said that The 8.1km project will be developed with a total capital cost of over 6 thousand 969 crore rupees. He said that the project will provide faster connectivity between West and South Delhi connecting Urban Extension Road 2/Dwarka Expressway with Vasant Kunj in South Delhi. Mr vaihsnaw informed that an elevated road of 1.8 km is also proposed along the Nelson Mandela Marg to mitigate congestion at this intersection. He said that National Highways Authority of India is also proposing Elevated Corridor between AIIMS and Mahipalpur. He said that the project will generate close to 7.54 lakh person-days of direct employment and 9.80 lakh person-days of indirect employment.

**BYTE- ASHWINI VAISHNAW**

Mr Vaishnaw said that the government has also approved the construction of the 117.7 km 4/6 lane access controlled Kanpur-Kabrai section of NH-34 in Uttar Pradesh. The project has an estimated total capital cost of 7 thousand 145 crore rupees. The Minister said that the project will provide seamless, high-speed connectivity between Kanpur and Kabrai, while strengthening onward connectivity to Sagar, Bhopal and other parts of Madhya Pradesh. He highlighted that the project will also provide strategic connectivity with NH-34, NH-35, the Bundelkhand Expressway, Kanpur Ring Road, and State Highways SH-46, SH-91, SH-10B and SH-42, thereby strengthening integration with the regional highway network. Designed for operating speeds of 80 to 100 kmph, the corridor will reduce travel time between Kanpur and Kabrai from 3.5 hours to 1.5 hours. Mr Vaishnaw said that the project will generate close to 1.2 Crore person-days of direct employment and indirect employment.

**BYTE- ASHWINI VAISHNAW**

**AKSHIT/1555**

**GAURAV EP-1 01.07.2026**

**NADDA- REVIEW MEET**

Union Health Minister Jagat Prakash Nadda has called for enhanced public participation to accelerate the TB Mukt Bharat Abhiyaan during a review meeting with the Delhi Government on the campaign and dengue preparedness. The Minister stressed that all campaign-related communication should be in simple and easy-to-understand language to ensure wider public outreach. He directed that public representatives should be actively associated with the campaign and said every ward

should be monitored by senior government officials for effective implementation. Referring to Prime Minister Narendra Modi's guidance during the recent PRAGATI meeting, Mr. Nadda also called for greater involvement of MY Bharat volunteers to strengthen grassroots mobilisation.

Highlighting the role of technology, the Union Health Minister said support will be provided for more AI-enabled handheld X-ray machines to facilitate early TB diagnosis and improve case detection. He also underlined the need to involve Resident Welfare Associations (RWAs), with clearly defined roles in both the TB Mukt Bharat Abhiyaan and dengue preparedness. The meeting also reviewed the Delhi Government's preparedness for dengue, with a focus on coordinated action, effective surveillance, public awareness and timely preventive measures.

**<><>SUPARNA/ISHANI/1729**

**GAURAV EP I 01-07-2026**

**INDIA PAK PRISONERS**

India and Pakistan today exchanged lists of civil prisoners and fishermen in each other's custody through diplomatic channels in New Delhi and Islamabad. Such lists are exchanged every year on 1st January and 1st July under the provisions of the Agreement on Consular Access signed between India and Pakistan in 2008.

External Affairs Ministry said in a statement that India has shared lists of 386 civil prisoners and 53 fishermen in its custody, who are Pakistani or believed-to-be-Pakistani. Pakistan has shared lists of 52 civil prisoners and 198 fishermen in its custody, who are Indian or believed-to-be-Indian.

India has consistently called for early release and repatriation of civil prisoners, fishermen along with their boats, and missing Indian defence personnel from Pakistan's custody. Pakistan has been urged to expedite the release and repatriation of 188 Indian fishermen and civil prisoners, who have completed their sentences. Pakistan has been asked to provide immediate consular access to the 13 civil prisoners in Pakistan's custody, who are believed-to-be-Indian and have not been provided consular access so far. Indian government has urged Pakistan government to ensure the safety, security and welfare of all Indian and believed-to-be-Indian prisoners, pending their release and repatriation to India. As a result of sustained efforts by India, two thousand 661 Indian fishermen and 78 Indian civil prisoners have been repatriated from Pakistan since 2014. These include 500 Indian fishermen and 20 Indian civil prisoners who have

been repatriated from Pakistan since 2023 till date.

**GAURAV EP-1 01.07.2026**

**JAISHANKAR-UAE AMBASSADOR**

External Affairs Minister Dr S. Jaishankar received the Ambassador of the United Arab Emirates Dr. Abdulnasser Alshaali today on a farewell call. In a social media post, Dr Jaishankar thanked the Ambassador for his efforts towards deepening the India- UAE Comprehensive Strategic Partnership. He also wished the UAE Ambassador all the best in his future endeavours.

**<><>VISHNU/ISHANI/1634 HRS**

**GAURAV EP-1 01.07.2026**

**ICAR- SEYCHELLES MOU**

The Indian Council of Agricultural Research (ICAR) and the Agriculture Department of Republic of Seychelles signed a Memorandum of Understanding (MoU) during the official visit of the Prime Minister Narendra Modi to Seychelles. The Agriculture and Farmers Welfare Ministry said that to operationalise the agreement, both sides also signed a five-year Work Plan from 2026 to 2031 to focus on climate-smart agriculture, horticulture, livestock, post-harvest management and food security. The Ministry added that the MoU was signed to enhance collaboration in agricultural research, education, capacity building and technology transfer between the two countries. The agreement provides a framework for promoting joint research programmes, exchange of scientists, researchers and students, and sharing of advanced agricultural technologies and best practices.

The collaboration aims to strengthen institutional linkages, improve agricultural productivity, build technical capacity, and support sustainable agricultural development while addressing emerging challenges such as climate change and food security.

**<><>SUPARNA/ARZOO/1729**

**GAURAV EP-II 01.07.2026**

**EVE T20 CRICKET**

In Men's Cricket, India will take on England in the first T20 International of the 5-match series at the Riverside Ground in Chester-le-Street today. The match is scheduled to begin at 10 PM, Indian Time. Shreyas Iyer-led Indian side will look to bounce back from their shocking 2-

nil defeat to Ireland in the last series. Meanwhile, the second T20 match will be played at Manchester on Saturday, while the third match will be at Nottingham on 7th of July. Bristol and Southampton will host the final two matches of the T20 series, which concludes on 11th of July. Following this, India will face England in a three-match ODI series. **<><><>**

**PARAS/CB/NET/1732**

**NEELAM DP-I 01.06.2026**

**IMD DAY -WEATHER**

The India Meteorological Department (IMD) has said that the southwest monsoon is likely to advance over Delhi, Haryana, Chandigarh and Punjab during the next two days. The IMD has also issued an orange colour warning for heavy to very heavy rainfall conditions over Uttar Pradesh, Bihar, Uttarakhand, Odisha and Vidarbha during the next two days. Similar conditions are also expected over the parts of Chhattisgarh, Coastal Karnataka, East Madhya Pradesh, Kerala and Mahe, Konkan and Goa, and South Interior Karnataka today. The Met Department has also predicted thunderstorm accompanied with lightning and gusty winds at isolated places over Delhi, Haryana, Punjab, Chandigarh, Himachal Pradesh, Andhra Pradesh, East Rajasthan, Gangetic West Bengal and Andaman and Nicobar Islands till tomorrow.

**ROHAN/SAKLEN/1326 HRS**